


# 400 రూపాయల జీతగాడు
# కోట్ల టర్నోవర్ కంపెనీకి రాజు అయ్యారు
# తోట గిరిధర్ ప్రస్థానం

మన మాట
ప్రతి పదం ప్రజల పక్షం



చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'



S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది



# టీచింగ్ అవకాశాలు వచ్చాయి..

# ఇండస్ట్రియలిస్ట్ అయ్యారు

ప్రాణాధార ఔషధాల తయారీతో మానవాళికి మేలు చేస్తున్నారు

నిజాయితీ..కఠోర పరిశ్రమ..అంకితభావాలే

త్రిశూల శక్తిగా దూసుకుపోతోన్న తోట గిరిధర్

ప్రతీ మనిషికీ ఓ లక్ష్యం ఉంటుంది. ఓ గమ్యం ఉంటుంది. దాన్ని చేరుకోడానికి ఓ దారి ఉంటుంది.ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి రహదారి ఉంటుంది. అంతే కానీ అడ్డదారులు ఉండవు. ప్రపంచాన్ని జయించాలంటే షార్ట్ కట్స్ ను కట్ చేసి ప్రధాన రహదారిపైనే ప్రయాణం చేయాలి. ఆ దారి విలువలతో కూడుకున్నది. అది సమాజానికి పనికొచ్చే దారి. యావత్ ప్రపంచానికి ప్రయోజనం చేకూర్చే మంచి దారి. అటువంటి మంచి దారిలో నడిచిన ఓ వ్యక్తి నేడు ప్రపంచంలోనే ఒక ఫార్మా శక్తిగా ఎదిగారు.







ఫార్మా రంగంలో ప్రపంచంలోనే భారత దేశాన్ని అగ్రగామిగా నిలిపిన కొన్ని సంస్థల్లో ఒకటైన శోధన లేబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత తోట గిరిధర్. ఏ రంగంలో అయినా అత్యున్నత స్థానాన్ని చేరుకోవాలనే వారికి స్ఫూర్తి దాయకంగా నిలిచిన తోట గిరిధర్ జర్నీ పూల బాట కాదు. ఎంతో కష్టపడి..కష్టాన్ని ఇష్టపడి.. ఇష్టాన్ని పెట్టుబడిగా పెట్టి నిజాయితీని కలగలిపి అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్నారు గిరిధర్. అందుకోసం దశాబ్దాల పాటు శ్రమించారు. అంకితభావంతో కృషి



చేశారు. నేడు ప్రపంచంలో శోధన పేరు మార్మోగిపోతోంది. 40కి పైగా దేశాలకు నాణ్యమైన బల్క్ డ్రగ్స్, ఇతర ఫార్మా ఉత్పత్తులను ఎగుమతి చేస్తోన్న శోధన ప్రపంచ ఫార్మా రంగ చిత్ర పటంపై తనదైన ముద్ర వేసుకుందంటే దాని వెనుక తోట గిరిధర్ తపస్సు ఉంది.



నిలువెత్తు నిదర్శనంగా నిలవాలిరా నాయనా అని మంచి దారి చూపించారు.మనం ఏం చేసినా పది మందికీ ఉపయోగపడేలా ఉండాలని చెప్పేవారు. మనమూ మన కుటుంబం లోటు లేకుండా బతకడమే జీవితం కాదని.. మానవాళికి మేలు చేసే ఏదో ఒక  ఆవిష్కరణలో

# హెడ్మాస్టర్ తనయుడు ఔషధ రంగానికి మాస్టర్ అయ్యారు

## నాలుగు వందల రూపాయల జీతగాడు..కోట్ల టర్నోవర్ కంపెనీకి రాజు అయ్యారు


తెలంగాణా బిడ్డ అయిన తోట గిరిధర్ బాల్యం చక్కటి వాతావరణంలో సాగింది. గిరిధర్ తండ్రి హెడ్ మాస్టర్. ఉపాధ్యాయుడిగా తన  కెరీర్ లో వేలాది మంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించిన గిరిధర్ తండ్రి .. తన తనయునికీ చదువుతో పాటు ఎన్నో జీవిత సత్యాలు బోధించారు. క్రమశిక్షణ ఎంత అవసరమో  నేర్పారు. నిజాయితీకి



భాగస్వామి కావడమ అసలు సిసలు విజయమని తండ్రి చెప్పిన మాటలు గిరిధర్  మెదడులో తచ్చాడుతూ ఉండేవి. అందుకే చదువుల్లో ఎప్పుడూ టాపర్.







చదువంటే పరీక్షల్లో మార్కులు తెచ్చుకుంటే చాలుననుకునే చదువు కాదు. విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవడం..విజ్ఞానాన్ని పెంపొందించుకోవడమే నిజమైన చదువు అని నమ్మారు గిరిధర్. దానికి తగ్గట్లే తనకు ఎంతో ఇష్టమైన కెమిస్ట్రీ పై ప్రత్యేక దృష్టి సారించేవారు. ఆయన వయసు పిల్లలు రక రకాల ఆటలు ఆడుకుంటూ ఉంటే..ఆయన మాత్రం ఆటలతో పాటు కెమిస్ట్రీతోనూ ఆడుకునే వారు. అప్పుడే ఆయనకు తన గమ్యం ఏంటో నిర్ణయించుకున్నారు. తన దారిని తానే ఏర్పాటు చేసుకున్నారు. వరంగల్ లోని రీజనల్ ఇంజనీరింగ్ కాలేజీలో పీజీ కోర్సు చదివిన గిరిధర్ కు అధ్యాపక వృత్తిలో అవకాశాలు వచ్చాయి.



నాన్న లానే టీచర్ అయ్యి ప్రశాంతంగా జీవించవచ్చు. కానీ గిరిధర్ మదిలో ఉన్నది ప్రశాంతంగా జీవించడం కాదు.. ఉన్నత లక్ష్యంతో ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదగాలన్నదే ఆయన లక్ష్యంగా ఉండేది. అందుకే ఫార్మా రంగం వైపే అడుగులు వేయాలని నిశ్చయించుకున్నారు. అది చాలా కష్టమైన దారి అని తెలుసు. విఫలమైతే అందరూ హేళన చేస్తారని తెలుసు. అయినా సవాళ్లను ప్రేమించే తత్వం కావడంతో జీవితాన్నే పెను సవాల్ గా తీసుకున్నారు. నాలుగు వందల రూపాయల జీతానికి ఒక చిన్న కంపెనీలో



ఉద్యోగంలో చేరారు. అక్కడి నుండే తన కెరీర్ ను విజయాల వైపు నడిపించుకుని పదిమందికీ ఆదర్శంగా నిలిచారు.

# డాక్టర్ రెడ్డీస్ లో సైంటిస్ట్ గా సత్తా చాటారు

## ఫార్మా రంగంలో జీనియస్ గా నిరూపించుకున్నారు

## విశాల విశ్వానికి పనికొచ్చే ఆవిష్కరణలకోసం శోధన సంస్థను స్థాపించారు






గిరిధర్ అణువణువునా రసాయిన శాస్త్రపు పరిజ్ఞానం నిండుకుని ఉండేది. తన జీవితం ఫార్మారంగంతోనే సహవాసం చేయాలని ఆయన నిర్ణయించుకున్నారు. కెమిస్ట్రీపై ప్రేమతోనే 1984లో ప్రారంభమైన డాక్టర్ రెడ్డీ ల్యాబ్స్ అధినేత అంజిరెడ్డితో పరిచయం తన జీవితాన్ని పెద్ద మలుపు తిప్పిందంటారు గిరిధర్.రెడ్డి గ్రూప్ లో మొట్ట మొదటి సైంటిస్ట్ గా చరిత్ర సృష్టించారు. అందులోని అన్ని విభాగాల్లో తనదైన ముద్ర వేశారు. ఎన్నో ఆవిష్కరణలతో రెడ్డీ ల్యాబ్స్ లో కీలక వ్యక్తిగా పేరు గడించారు. రెండు వేల సంవత్సరం వరకు అందులోనే కొనసాగారు. వైస్ ప్రెసిడెంట్ హోదాలో రెడ్డీ ల్యాబ్స్ లో మెరిశారు. ఇరవైఏళ్ల ప్రస్థానంలో ఫార్మా రంగానికి సంబంధించిన ఎన్నో మెళకువలు, సాంకేతిక పరిజ్ఞానాలను నేర్చుకున్నారు. ఫార్మా పరిశ్రమ స్థాపనకు ఏం చేయాలో అవగాహన పెంచుకున్నారు.

1995 -1998 కాలంలో వరంగల్ నిట్ నుండి పి.హెచ్.డి. పూర్తి చేశారు. ఇక సొంతంగా ఏదో ఒకటి చేయాలని డిసైడ్ అయ్యారు. మనం ఏం చేయాలనుకున్నా..ఏ కంపెనీ పెట్టాలనుకున్నా.. ఆ కంపెనీలో ప్రతీ విభాగంపైనా మనకి అవగాహన ఉండాలంటారు గిరిధర్. అనుభవం నేర్పిన పాఠాలతోనే 2000 లో శోధన లేబొరేటరీని స్థాపించారు గిరిధర్. రసాయిన పరిశోధనల్లోనూ నాణ్యమైన ఫార్మా ఉత్పత్తుల సాధనలోనూ తనదంటూ ప్రత్యేక మైన బ్రాండ్ ని సృష్టించుకున్నారు. అనతి కాలంలోనే ప్రపంచ దేశాలు మెచ్చే పారిశ్రామిక వేత్తగా ఎదిగారు. ప్రపంచాన్ని శాసించే బల్క్ డ్రగ్స్ ఆవిష్కరించి ఎన్నో లైఫ్ సేవింగ్ డ్రగ్స్ తయారీలో కీలక పాత్ర పోషిస్తున్నారు. తద్వారా మానవాళికి ఎనలేని మేలు చేస్తున్నారు.







రెడ్డీ ల్యాబ్స్ నుండి బయటకు వచ్చి సొంతంగా శోధన లేబొరేటరీని స్థాపించినా సుదీర్ఘ కాలం పాటు తాను పనిచేసిన రెడ్డీస్ తో అనుబంధాన్ని తెంచుకోలేదు. ఇప్పటికీ ఆ సంస్థతో కలిసి కొన్ని ప్రాజెక్టులు చేస్తున్నారు. రెండు సంస్థల మధ్య వ్యాపార లావాదేవీలూ నడుస్తున్నాయి. శోధన సంస్థను స్థాపించేందుకు తన సొంత నిధులతో 1.92 కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెట్టారు. కొద్ది నెలల్లోనే అది సూపర్ హిట్ అయ్యింది. దానికి కారణం లేకపోలేదు. మనం విక్రయించే ఉత్పత్తులు..మనం అందించే పరిజ్ఞానాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలకు దీటుగా ఉండాలని నమ్ముతారు గిరిధర్. అందుకోసం నిజాయితీగా కష్టపడతారు. అందుకే శోధన సంస్థ చాలా వేగంగా ప్రగతి పథంలో పరుగులు తీస్తోంది. కంపెనీని పెట్టిన రెండేళ్ల తర్వాత విస్తరణ కోసం బ్యాంకు రుణాలకు ప్రయత్నించారు.



# ఎంత ఎత్తుకు ఎదిగినా నడిచొచ్చిన దారి మరవలేదు

## ఎన్ని శిఖరాలు అధిరోహించినా కాళ్లకింద మట్టి పరిమళాన్ని వీడలేదు



S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది



అయితే అప్పట్లో ఫార్మా రంగానికి అప్పులు ఇవ్వడానికి బ్యాంకులు సుముఖంగా ఉండేవి కావు. ఫార్మా రంగంపై పెద్దగా అవగాహన లేకపోవడంతో రుణాలివ్వడానికి బ్యాంకులు ఆసక్తి చూపేవి కావు. దాంతో తన సొంత ఆస్తులు, షేర్లు తనఖా పెట్టి అప్పులు తీసుకుని శోధన లేబొరేటరీని బాగా విస్తరించారు. కస్టమర్ల కు నూటికి నూరు శాతం సంతృప్తిని అందించడమే ఏ కంపెనీకి అయినా ప్రధాన అజెండా కావాలంటారు గిరిధర్. మంచి నాణ్యతతో కూడిన ఉత్పత్తులను అందించడమే కాకుండ విక్రయానంతరం వారికి అన్ని విషయాల్లోనూ తోడ్పాటును అందిస్తూ ఉంటామన్నారు. అదే శోధన కంపెనీ అభివృద్ధికి దోహద పడిందని గిరిధర్ గుర్తు చేసుకుంటారు. క్వాలిటీతో కూడిన ఉత్పత్తులను అందిస్తే ప్రపంచం హర్షిస్తుంది.. నాసిరకం ఉత్పత్తులను అందిస్తే వాటిని అదే ప్రపంచం విసిరి పారేస్తుంది అని గిరిధర్ అంటారు.

# నిత్య పరిశోధనలతోనే శోధన పురోగతి

## ప్రపంచ దేశాల మన్ననలు పొందడం వలనే ఖండాంతర ఖ్యాతి







శోధన కంపెనీ ని విజయవంతంగా నిర్వహిస్తూనే..భవిష్య అవసరాల కోసం పరిశోధన విభాగాన్ని నెలకొల్పాని భావించారు. మేధావులతో నిండిన ఆర్. అండ్. డి. వింగ్ ను నెలకొల్పారు. సంస్థ ఆదాయంలో మూడు శాతానికి పైగా నిధులను రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ వింగ్ కోసం ఖర్చు చేస్తున్నారు. అదే శోధన ఖ్యాతిని ఖండాంతరాలు దాటేలా చేసిందంటారు గిరిధర్. వటుడు అంతై ఇంతై..చెట్టంత ఎదిగినట్లు శోధన లేబొరేరటరీ భారత దేశంలో అద్భుత ప్రతిష్ఠను మూటకట్టుకుని ఒక్కో దేశాన్ని దాటుకుంటూ ప్రస్తుతం 40కిపైగా దేశాల్లో భారత జెండాను ఎగరేసింది. అంత ర్జాతీయ స్థాయి ప్రమాణాలను తలదన్నేలా బల్క్ డ్రగ్స్ ను తయారు చేసి దేశ విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు గిరిధర్. తమ వార్షిక టర్నోవర్ లో 30 శాతం ఆదాయాన్ని ఎగుమతులనుండే ఆర్జిస్తున్నారంటే ప్రపంచ పటంపై శోధన ఎలా వెలుగుతోందో అర్ధం చేసుకోవచ్చు.


tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది




ముందుగా మమ్మల్ని మేం ఎడ్యుకేట్ చేసుకున్నాం. నాణ్యత విషయంలోకానీ అనుకున్న సమయానికి ఉత్పత్తులను అందించడంలో కానీ రాజీలేకుండా లక్ష్యాలను సాధిస్తున్నాం అందుకే శోధన అనేది ఇపుడు యూనివర్శల్ బ్రాండ్ అయ్యిందంటారు గిరిధర్. సిప్లా, సన్ ఫార్మా వంటి ఫార్మా దిగ్గజాలు సైతం శోధన ఉత్పత్తుల నాణ్యతను మెచ్చుకున్నాయి. తమ ఆర్ అండ్ డితో పాటు ప్రొడక్షన్ వింగ్ లో బలమైన సాంకేతిక సిబ్బంది, కఠోర శ్రమ చేసే ఉద్యోగులు ఉండడం వల్ల ఒక టీమ్ వర్క్ గా విజయాల పరంపర సాధించగలిగామంటున్నారు గిరిధర్.జపాన్, కొరియా, లాటిన్ అమెరికాలతో శోధన జెండా రెప రెప లాడుతోంది.

ఇంటర్మీడియట్ కంపెనీగా స్టార్ట్ అయ్యి అనతికాలంలోనే బల్క్ డ్రగ్స్ తయారీలో అగ్రగామిగా ఎదిగింది శోధన.





# యూఎస్ యూరప్ లకు ఎగుమతులు చేసేందుకు అర్హతలు సాధించారు




### డ్రాగన్ దేశం అసూయపడే రీతిలో భారత ఫార్మా దూకుడులో భాగం అయ్యారు





మన దేశం నుండి ఫార్మా ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఎగుమతి ఆరంభించిన తొలి కంపెనీల్లో శోధన కూడా ఉంది. కార్వెడిలోల్, సిటలోప్రామ్ హైడ్రోబ్రోమైడ్, డులోక్సెటైన్ హైడ్రోక్లోరైడ్ ,ఒండాన్సెట్రాన్ హైడ్రోక్లోరైడ్ డైహైడ్రేట్ వంటి ఔషధాల కోసం, కంపెనీ యూరోప్ మరియు యుఎస్లకు ఎగుమతి చేయడానికి ముందస్తుగా అవసరమైన సర్టిఫికేట్ ఆఫ్ స్యూటబులిటీ (ఇఖై) మరియు డ్రగ్ మాస్టర్ ఫైల్ (ృకఊ) లైసెన్స్ ను కూడా కలిగి ఉంది. ఈ ఔషధాలను యూరప్, జపాన్ మరియు యుఎస్లకు ఎగుమతి చేస్తున్నప్పుడు, కంపెనీ రివాస్టిగ్మైన్ హైడ్రోజన్ టార్ట్రేట్ మరియు ఎస్కిటోలోప్రామ్ ఆక్సలేట్తో సహా అనేక ఇంటర్మీడియేట్ లను ఎగుమతి చేస్తోంది., ఇందుకోసం సర్టిఫికేట్ ను పొందారు.


ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in





# వారసులొచ్చారు.. నాన్న అడుగుజాడల్లో

# అద్భుతాలు చేస్తున్నారు




తోట గిరిధర్ 40 ఏళ్లుగా ఫార్మా రంగంతో సహజీవనం చేస్తున్నారు. సొంత కంపెనీని మానవాళికి ఉపయోగపడే అపర సంజీవనిలా తీర్చి దిద్దారు. తన తర్వాత తన లక్ష్యాలను మరింత ముందుకు తీసుకెళ్లే బాధ్యతను తన ఇద్దరు తనయులను ఇప్పట్నుంచే సిద్ధం చేస్తున్నారు.

గిరిధర్ పెద్ద తనయుడు రాహుల్, రెండో కొడుకు నిఖిల్ లు అమెరికాలో ఉన్నత చదువులు చదివి ఇండియా వచ్చి శోధన లేబొరేటరీని తన తండ్రి వారసత్వాన్నీ ఆయన శుభ సంకల్పాన్నీ విశ్వ వ్యాప్తం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. తన ఆలోచనలకు అనుగుణంగా తన కుమారులిద్దరూ అంది రావడం తన అదృష్టమే అంటారు గిరిధర్. పిల్లలు సహజంగా తండ్రి ఆస్తులు అంది పుచ్చుకోవాలనుకుంటారు. కానీ గిరిధర్ తనయులు మాత్రం తన తండ్రి కలలను.. ఆయన



సిద్ధాంతాలనూ లక్ష్యాలను మరింత ముందుకు తీసుకెళ్లడమే ముఖ్యమనుకున్నారు. అది తండ్రిగా గిరిధర్ గర్వంతో ఉప్పొంగే విజయమే అంటున్నారు నిపుణులు.



# ఫార్మా ఉత్పత్తుల ఎగుమతిలో చైనా నుండి పెను సవాళ్లు

## భవిష్యత్తు కచ్చితంగా భారత్ దే అంటోన్న తోట గిరిధర్

బల్క్ డ్రగ్స్ ఎగుమతికి ఉజ్వల భవిష్యత్తు అయితే ఉంది. అయితే అది అంత తేలిక కూడా కాదు. ప్రత్యేకించి ఈ రంగంలో డ్రాగన్ దేశమైన చైనా చాలా దూకుడు ప్రదర్శిస్తోంది. గ్లోబల్ మార్కెట్లను తన గుప్పెట్లో పెట్టుకుంటోంది. అయితే ఈ రంగంలో చైనా ఆధిపత్యానికి గండి కొట్టే సత్తా ఒక్క భారత్ కే ఉందని గిరిధర్ బలంగా నమ్ముతున్నారు.చైనాను అధిగమించి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా నిలిచే రోజులు ఎంతో దూరంలో లేవంటారు గిరిధర్. ఇది చైనాతో భారత్ చేసే ఒక సాంకేతిక యుద్ధం అని ఆయన అభివర్ణిస్తున్నారు. కొన్ని ఉత్పత్తుల్లో చైనాకు పోటీ ఇవ్వడం కష్టం అయినా.. చైనాను వెనక్కి నెట్టడానికి భారత్ కు ఇంగ్లీషు భాష మంచి ఆయుధంగా పనికొస్తుందంటున్నారు. చైనాతో వ్యాపారాలు చేయడం అంత ఈజీ కాదంటారాయన. చైనా వారి కంప్యూటర్లు వారి వెబ్ సైట్లలో చైనీస్ భాష మాత్రమే ఉంటుంది. ప్రపంచ దేశాలకు అది ఇబ్బందిగా




ఉంటుంది. అదే భారత్ అయితే ప్రపంచ దేశాలకు అనుకూలంగా ఉండే ఇంగ్లీషు భాషలో లావాదేవీలు నిర్వహిస్తుంది. ఈ అడ్వాంటేజ్ తో భారత్ తప్పకుండా చైనాను దాటేస్తుందని గిరిధర్ అంటున్నారు. శరవేగంగా సాధిస్తోన్న అభివృద్ధి కారణంగా ఇండియాస్ స్మాల్ జెయింట్స్ అవార్డును శోధన కంపెనీ 2016లో గెలుచుకుని కాలర్ ఎగరేసింది. దాంతో పాటే ఇండియా ఎస్.ఎం.ఇ.100 అవార్డును దానికి ముందు సంవత్సరంలో అంటే 2015లో సొంతం చేసుకుంది.





ఈ అవార్డులు ఎలా వచ్చాయో తనకు తెలీదంటారు గిరిధర్. అవార్డులకు ఎంపిక చేసే నిర్వాహకులే మా కస్టమర్ల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుని మా ఉత్పత్తుల నాణ్యత, మా కంపెనీ విధానాలు, నిజాయితీల గురించి తెలుసుకుని వారే అవార్డులకు ఎంపిక చేశారని గిరిధర్ వివరించారు. గెలుపు అనేది ఎవరికైనా కిక్ ఇస్తుంది. అయితే దానికి ముందు మనం అంతా మనుషులమన్న సంగతిని మర్చిపోకూడదంటూరు గిరిధర్.శోధన



కంపెనీ ద్వారా ఎవరికైనా చెల్లింపులు చేయాల్సి వచ్చినపుడు సకాలంలో చేస్తారు. అదే సమయంలో తమకు చెల్లింపులు చేయాల్సిన వారు అనివార్య కారణాలతో చెల్లింపులు ఆలస్యం చేసినా తాము వారిపై ఒత్తిడి తీసుకురాకుండా మానవీయ కోణంతో వ్యవహరిస్తామంటూరు గిరిధర్. అదే శోధనను మిగతా కంపెనీలనుండి వేరు చేస్తోందంటూరు.ప్రతీ వాన చుక్క కలిసి నీటి బొట్టు గా మారి.. నీటి బొట్లన్నీ కలిసి చిన్న ధారగా ఎదిగి.. ధారలన్నీ కలిసి సెలయేరుగా మారి..సెలయేర్లన్నీ కలిసి నదిగా విస్తరించినట్లు.. చిన్న స్థాయిలో శోధన ను స్థాపించిన తోట గిరిధర్ ఒక్కో మెట్టు ఎక్కుతూ ఉన్నత శిఖరాన్ని చేరుకున్నారు. ఈ క్రమంలో భారత దేశానికి ఎంతో విలువైన విదేశీమారక ద్రవ్యాన్ని ఆర్జించి పెట్టి భారతీయుడిగా తన బాధ్యత తాను నిర్వర్తించారు. ఈ ప్రయాణం ఇంకా చాలా దూరం కొనసాగాల్సిందే అంటున్నారు తోట గిరిధర్. ఇటువంటి బాధ్యత కలిగిన, దేశభక్తి నిండిన పారిశ్రామిక వేత్తలు మరింత మంది ఆవిర్భవిస్తే భారత దేశం ప్రపంచానికి రారాజే అవుతుందంటే అతిశయోక్తి కాదంటున్నారు నిపుణులు.



SHODHANA
LABORATORIES



# Building a FUTURE where INNOVATION and CARE reaches NEW HEIGHTS!







STV SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in

SHODHANA
LABORATORIES PRIVATE LIMITED






Driving progress in Pharmaceutical Manufacturing through Dedication and focus.









SHODHANA
LABORATORIES





# A RELENTLESS QUEST FOR SOLUTIONS THAT TRANSFORM LIVES!






Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



# తోట గిరిధర్ ప్రస్థానం

## మన మాట
ప్రతి పదం ప్రజల పక్షం

సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
**చరిత్ర**
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'




అనిల్ కుమార్ కుంట....

సందేశ్ మీడియా...

93933 44405